క్లుప్తంగా

రైతులను మోసం చేసిన కాంగ్రెస్



ఆర్మూర్: వ్యవసాయ రుణాల మాఫీ, రైతు బంధు, బోనస్‌ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు ఆరోపించారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రైతు పండుగ చేయడం రైతులు మోసం చేయడమేనని ఎద్దేవా చేసారు. నాయకులు ప్రభాకర్, ఇట్టెడి లింగారెడ్డి, దేవరాం, భూమారెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

అవగాహన లేని మాటలు



పెర్కిట్(ఆర్మూర్): ప్రజాప్రతినిధులకు, నాయకులకు మధ్య ఉన్న తేడాపై అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని బీజేపీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్ అన్నారు. పెర్కిట్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ప్రజాప్రతినిధిగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలన చేసాడనడం హాస్యాస్పదమన్నారు. ప్రజలచే ఎన్నుకోబడ్డవారు మాత్రమే ప్రజాప్రతినిధులు అవుతారన్నారు. నాయకులు మందుల బాలు, గుర్రం విజయానంద్, పోల్కం వేణు, కలిగోట ప్రశాంత్, ఖాందేశ్ ప్రశాంత్, పులి యుగందర్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి



బోధన్: ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 7న ఆటో మోటార్ రంగ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కార్మిక సంఘాల నాయకులు, డ్రైవర్లు ఆవిష్కరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. టీయూసీఐ రాష్ట్ర ప్రతినిధి మల్లేష్, ప్రతినిధులు ఇర్షద్ పాషా, డ్రైవర్లు, జాజుద్దీన్, జీవన్, సయ్యద్, పల్నాటీ యాదగిరి, రాజశ్రీనివాస్, చందు, తుకారాం, మోహిద్, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలను సాధించాలి

రెంజల్(బోధన్): పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని డీఈవో అశోక్ సూచించారు. రెంజల్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిని, స్టోర్‌రూంను పరిశీలించారు. విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం అందించాలని ప్రిన్సిపాల్ శ్యామలకు సూచించారు.

ఆశల డిమాండ్లు నెరవేర్చాలి

వర్ని: ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్యకర్తల డిమాండ్లపై ప్రభుత్వం చర్చించి, నెరవేర్చాలని ఉమ్మడి వర్ని మండల ఆశా యూనియన్ గౌరవ అధ్యక్షుడు నన్నే సాబ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు మోస్రా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయకుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆశా కార్యకర్తలకు రూ.18వేల వేతనంతో పాటు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, సాధారణ భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యదర్శి విజయ, గంగా, బుజ్జిబాయి, రాధ, లక్ష్మి, రాణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు

మోర్తాడ్: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. భీమ్‌గల్ పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమై ప్రజాపాలన ఏడాది పూర్తి చేసుకుందని వెల్లడించారు. ఎన్నో రకాల సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందిస్తుండటంతో ప్రతిపక్ష పార్టీలకు ఆదరణ కరువైందన్నారు. ఇది జీర్ణించుకోలేకనే లేనిపోని విమర్శలకు దిగుతున్నారన్నారు. నాయకులు బొదిరె స్వామి, నర్సారెడ్డి, వేణురాజ్, గంగాప్రసాద్, కన్నె సురేందర్, కుంట రమేష్, నాగేంద్ర, గోపాల్ నాయక్, రాజు, కల్పన, అవినాష్, బోజాగౌడ్, చరణ్, రాజేష్ పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రజా విజయోత్సవాలు



బోధన్ పట్టణంలో..



ఆర్మూర్‌లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

- ఆర్మూర్, భీమ్‌గల్, బోధన్ మున్సిపాలిటీల్లో ప్రత్యేక కార్యక్రమాలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 'పట్టణ దినోత్సవం' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. అలాగే మహిళ సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజలు పర్యావరణాన్ని కాపాడేందుకు తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ సంచులను నిషేధించి గోనెసంచులు వాడాలన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను నాటిక రూపంలో వివరించి అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ పథకాలపై నాటిక రూపంలో వివరించారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులను, ఉత్తమ పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య చెక్కులను అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్ ఆకుల రాము, లిక్కిశంకర్. సానిటరి ఎస్సై గజనాంద్, సీనియర్ అసిస్టెంట్ శేఖర్, సాలప్రసాద్, వైద్యులు ఫాతిమా, అరుణ్, మానస తదితరులు పాల్గొన్నారు.



భీమ్‌గల్ పట్టణంలో..

బోధన్ పట్టణంలో..

బోధన్‌టౌన్(బోధన్): ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి మాట్లాడారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజా సంక్షేమమం కోసమే పనిచేస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, మేనేజర్ ఫారూఖ్, కౌన్సిలర్లు అబ్దుల్లా, శ్రీకాంత్‌గౌడ్, మెప్మా టీఎంసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ పట్టణంలో..

మోర్తాడ్: భీమ్‌గల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహించారు. మెప్మా ద్వారా మహిళా సంఘాలకు రూ.1.85 కోట్ల చెక్కులను అందించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, రోడ్లపై చెత్త వేయవద్దని స్థానికులకు అవగాహన కల్పించారు. మున్సిల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత, కమిషనర్, రామకృష్ణ, మేనేజర్ నరేందర్, కౌన్సిలర్లు సీహెచ్ గంగాధర్, ధరావత్ లింగయ్య, సతీష్‌గౌడ్, అబ్దుల్ రజాక్, అజ్మతుల్లా, నాయకులు జేజే నర్సయ్య, అనంతరావు, నల్లూరి శ్రీనివాస్, సాదుల్లా, వాకా మహేష్, సతీష్, అక్షయ్, విక్రమ్, దశగౌడ్, కల్పన, గంగామణి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.





ప్లాస్టిక్ నివారణపై నాటిక రూపంలో అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు.. నృత్యం చేస్తున్న యువతులు



సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, మహిళ సంఘాల సభ్యులు

మాది పక్కా రైతు ప్రభుత్వం



బోధన్ ఆస్పత్రిలో ప్రసూతి వార్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు



బ్రాహ్మణపల్లిలో జీపీ భవనానికి భూమిపూజ చేస్తున్న సుదర్శన్‌రెడ్డి



రెంజల్‌లో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం

ఎడపల్లి/రెంజల్/బోధన్‌రూరల్/బోధన్‌టౌన్: మాది పక్కా రైతు ప్రభుత్వమేనని, ప్రజల మౌలిక అవసరాలను తీ ర్చేందుకు కట్టుబడి ఉందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో జీపీ భవన నిర్మాణానికి మంగళవారం ఆ యన భూమిపూజ చేశారు. రెంజల్ మండలంలో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నా రు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన చక్కెర ఫ్యాక్టరీని తెరిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సి ద్ధంగా ఉందన్నారు. చెరుకు పంట సాగుకు రైతులు ముందుకు రావాలన్నారు. రెంజల్ గ్రామానికి చెందిన పలువురు రైతులు బోనస్ మంజూరు చేయడంతో సుదర్శన్‌రెడ్డిని సత్కరించి స్వీటు తినిపించారు.బోధన్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో అదనపు గదులను, ప్రసూతి వార్డును ప్రారంభించారు. బోధన్ లో మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అధికారులు, కలిసి శంకుస్థాపన చేశారు. బెల్లాల్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. ఆస్పత్రిలో ఖాళీలను త్వరలోనే భర్తీ చేసే విధంగా కృషి చే స్తున్నామని వెల్లడించారు. పట్టణంలో శిథిలావస్థకు చేరిన గిరిజన బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామని సూచించారు. రూ. 4కోట్ల వ్యయంతో నూతన మున్సిపాలిటీ భవనాన్ని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి , అంకు సంధ్యా దామోదర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, గంగాశంకర్, సత్యనారాయణ తదితరులున్నారు.

శ్రీకాంత్‌చారికి ఘన నివాళి



నందిపేటలో నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోధన్‌లో టీజీవీపీ ఆధ్వర్యంలో..



నవీపేటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

సాక్షినెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో అసువులు బాసిన అమరుడు శ్రీకాంత్‌చారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, ఉద్యమకారులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. శ్రీకాంత్‌చారి పోరాటాన్ని కొనియాడారు.

■ నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

వేల్పూర్: వేల్పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బుధవారం భీమ్‌గల్, ఆర్మూర్ డివిజన్ మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఆర్మూర్ ట్రాన్స్‌కో డీఈ రాజేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి టీజీఎన్‌పీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ 2 నిజామాబాద్ చైర్‌పర్సన్ ఎరుకల నారాయణ, సభ్యులు రామకృష్ణ, లకావత్ కిషన్, మద్రిపల్లి రాజాగౌడ్ హాజరవుతారని చెప్పారు. ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



నందిపేటలో దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు



నవీపేటలో..



కమ్మర్‌పల్లిలో విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేస్తున్న వికలాంగులు



వేల్పూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లోని భవిత కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అందించే సేవలను వివరించారు. ఆర్మూర్‌లోని చెవిటి, మూగ పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు.

'సీఎం కప్'ను విజయవంతం చేయాలి

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో ఈనెల 7, 8 తేదీలలో నిర్వహించే సీఎం కప్ టోర్నమెంట్‌ను గ్రామ, మండల స్థాయి అధికారులందరూ కలిసి విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ కోరారు. కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సీఎం కప్ టోర్నమెంట్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలన్నారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్సై అనిల్‌రెడ్డి, ఎంఈవో సదాశివ్, ఎంఈవో ఆంధ్రయ్య పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు క్షీరాభిషేకం నిర్వహించారు. అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన నలుగురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను అన్వేష్‌రెడ్డి అందజేశారు. వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కర్ గంగాధర్, సొసైటి డైరెక్టర్ జి.నర్సారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా చదివించాలి

రుద్రూర్: అధ్యాపకులు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి విద్యార్థులను ప్రణాళికబద్ధంగా చదివించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవికుమార్ సూచించారు. కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కళాశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడాలని సూచించారు. 90 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించి మంచి ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్ కౌసర్ పాష, లెక్చరర్లు ఉన్నారు.

ఆధ్యాత్మికం..

■ ఘనంగా గజ్జెలమ్మదేవి ఉత్సవాలు



రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో గజ్జెలమ్మ దేవి ఉత్సవాలు మంగళవారం వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. గ్రామకమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, నాయకులు ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. బుధవారం జాతర సాగుతుందని గ్రామస్తులు తెలిపారు.

■ వైభవంగా శ్రీవారి కల్యాణం

మోర్తాడ్: భీమ్‌గల్ శివారులోని చొక్కయ్యగుట్ట వేంకటేశ్వర స్వామి కల్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డిలు స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సంక్షిప్తం

హైకోర్టు తీర్పుపై విశ్వబ్రాహ్మణుల హర్షం

డొంకేశ్వర్(ఆర్మూర్): సమగ్ర సర్వేలో విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మలను ఒకే కులంగా లెక్కించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంపై విశ్వబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు శ్రీరామ్ మహిపాల్‌చారి, శ్రీనివాస్‌చారి, శ్యామ్, నాగేశ్, అశోక్, రాములు, చిన్నయ్య, ప్రశాంత్, నర్సయ్య, తదితరులున్నారు.

కళాభారతి బిరుదులు ప్రదానం

పెర్కిట్(ఆర్మూర్): హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన గురుశిష్య నృత్య పరంపర కార్యక్రమంలో మామిడిపల్లి నటరాజ నృత్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి కళాభారతి బిరుదులు అందుకున్నారు. సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞ శర్మ, వేదాంతం రాదే శ్యామ్ విద్యార్థులకు బిరుదులను అందజేశారు. నాట్య గురువు బాశెట్టి మృణాలిని కళారత్న అవార్డుతో సత్కరించారు.

రూ.50లక్షల ఎంపీ నిధుల మంజూరు

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ నియోజకవర్గానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అభివృద్ధి నిధుల నుంచి రూ. 50లక్షలు మంజూరు అయినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారోజు సుధాకర్ చారి ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ నియోజకవర్గంలోని బోధన్, రెంజల్, ఎడపల్లి, నవీపేట్, సాలూర మండలాలతో పాటు పట్టణంలోని 2వార్డులకు నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. నిధులు తీసుకురావడంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి కృషి చేశారని తెలిపారు.

కోడిచర్లలో పశువైద్య శిబిరం



రుద్రూర్: పోతంగల్ మండలం కోడిచర్ల గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పశువైద్యులు సురేష్ కుమార్, మజీద్ హైమద్, సహాయకులు సుధీర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ తిరుపతి, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

బ్యాంకు ఏర్పాటు చేయాలి

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేటలో ఎన్‌డీసీసీ బ్యాంక్ ఏర్పాటుచేయాలని, సింగిల్ విండో కార్యాలయానికి భవనం మంజూరు చేయాలని సింగిల్ విండో అధ్యక్షుడు మిద్దె నరేందర్ కోరారు. ఈమేరకు వారు మంగళవారం ఎమ్మెల్సీ కోదండరాంను కలిసి వినతిపత్రం అందజేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ యూపీఎస్‌లో చదివిన 1997–98 బ్యాచ్ ఏడోతరగతి విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను సన్మానించారు. చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.

పేకాట స్థావరంపై దాడి

బోధన్‌రూరల్: సాలూర మండలంలోని సాలంపాడ్‌లో పేకాటస్థావరంపై దాడి చేసినట్లు రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పేకాట స్థావరంపై దాడి చేసి 13 మందిని అదుపులోకి తీసుకోగా వారి నుంచి రూ.59,400లు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-10.30 ఝూన్సీ ఐపీఎస్(తెలుగు)-1.30 మోనా-2 (ఇంగ్లీష్)-4.50 7.15 9.40
- స్క్రీన్-2 – రోటి కపడా రొమాన్స్ (తెలుగు) - 12.05 6.15 భైరతి రణగల్ (తెలుగు) - 3.20 9.30
- స్క్రీన్-3 – కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్) -తెలుగు- 12.50 లక్కీభాస్కర్ (తెలుగు) - 3.45 7.00 జీబ్రా (తెలుగు) - 10.15
- స్క్రీన్-4 – అమరన్(తెలుగు)-11.20 2.50 6.20 9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 అమరన్(తెలుగు)-10.25 భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35 రోటి కపడా రొమాన్స్ - 4.30 10.30
- స్క్రీన్-3 మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30 ఇష్క్(తెలుగు)-1.30 రోటి కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 అమరన్ - 12.00 , 7.00, 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05
- స్క్రీన్-2 మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25, 6.45, 9.10 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్) 3.50
- స్క్రీన్-3 ఝూన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25 ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45 భైరతి రణగల్(తెలుగు)-4.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.25 జీబ్రా(తెలుగు)- 10.40
- స్క్రీన్ -4 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-10.05 రోటి కపడా రొమాన్స్(తెలుగు) -1.00,7.15 ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15 భైరతి రణగల్(తెలుగు)-10.30

- లలితామహల్ భైరతి రణగల్(తెలుగు)
- దేవి జీబ్రా(తెలుగు)-11.15,6.15 మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15
- నటరాజ్ అమరన్ (తెలుగు)
- విజయ్ ఇష్క్ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

రూ.2లక్షల పైనున్న రుణమాఫీకి కృషి

వేల్పూర్: రెండు లక్షల రూపాయలకు పైన ఉన్న రైతుల రుణాలను కూడా రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి అన్నారు. వేల్పూర్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో రుణమాఫీ పొందిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటి వరకు నాలుగు విడతలుగా 3678 మంది రైతులకు రూ. 33కోట్ల10 లక్షలకుపైగా పంట రుణ మాఫీ జరిగిందని తెలిపారు. వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, భీమ్‌గల్ ఏడీఏ శ్రీనివాసరాజు, ఏవో శృతి, ఏఈవోలు పాల్గొన్నారు.